తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
23 నవంబర్ 2025
పేజీలు : 11

# మహిళాభివృద్ధికి పెద్దపీట

## ప్రభుత్వ పథకాలన్నీ మహిళల పేరిటే అమలు ◆ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి





**వనపర్తి బ్యూరో, మక్తల్, నవంబర్ 22 (జనంసాక్షి)**
మహిళలు ఆత్మ గౌరవంతో బ్రతకాలని, మహిళాభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్న ప్రతీ సంక్షేమ పథకం మహిళల పేరిట అమలు చేస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక , పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ పట్టణ ంలోని ఏఆర్ఎం ఫంక్షన్ హాల్‌లో శని వారం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి నియోజకవర్గంలోని ప్రతి మండలానికి పది మంది చొప్పున మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం తూకం వేసిన నాసిరకం చీరలను పంపిణీ చేస్తే తమ ప్రభుత్వం నాణ్యమైన నేత చీరలను పంపిణీ చేస్తోందన్నారు. ఆడబిడ్డలు చీరలు కడితే చీరకే అందం వచ్చేలా ఉంటుందన్నారు. గతంలో ఇచ్చిన చీరలు పంట పొలాలకు కంచెలుగా మారాయని మంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం సిరిసిల్లలో నేతన్నలు నేసిన రెండు రకాల డిజైన్ గల చీరలను రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తోందని, మహిళల ఆత్మగౌరవమే తమకు ప్రాధాన్యం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు చీరను అందిస్తామన్నారు. చీర సారె తో గౌరవం పెరుగుతుందని, అది తమకు కూడా ఎంతో గౌరవం అని మంత్రి తెలిపారు. నియోజక వర్గంలోని ప్రతి అక్కా చెల్లి, తల్లికి చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఈ రోజు నుంచి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా ప్రారంభం అయిందని, నాలుగైదు రోజులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు చీరలను పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇందిరా మహిళా శక్తి చీరల కార్యక్రమం గురించి తెలియ జేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మన జిల్లా ప్రగతి చాలా బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి కి ఫోన్ చేసి జిల్లా కేంద్రంలోని మహిళా పెట్రోల్ బంక్ గురించి అడిగి తెలుసుకున్నారని, మిగతా 4లో..

# 1న మక్తల్‌లో సీఎం రేవంత్ పర్యటన

## కలెక్టర్, ఎస్పీతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి శ్రీహరి


**నారాయణపేట జిల్లా బ్యూరో**
**నవంబర్ 22(జనం సాక్షి):**
డిసెంబర్ 1వ తేదిన ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి మక్తల్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం మక్తల్‌లో సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఎం డిసెంబర్ 1వ తేదీన మక్తల్ మండలం గొల్లపల్లి శివారులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన చేసే దాదాపు 20 ఎకరాలలోని స్థలాన్ని మంత్రి, కలెక్టర్ పరిశీలించారు. అలాగే కాట్రేపల్లి వద్ద మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులకు భూమిపూజ, మక్తల్ నుంచి నారాయణ పేట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సీఎం భూమిపూజ చేయనున్నారు. ఆయా పనులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. అనంతరం మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ డాక్టర్ వినీత్‌తో కలిసి సీఎం మక్తల్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై



జిల్లాఅధికారులతో సమీక్ష జరిపారు. గొల్లపల్లి వద్ద సీఎం హెలిప్యాడ్ ఏర్పాట్లను చూసుకోవాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ ఏర్పాట్లు, అక్కడి నుంచి సీఎం బై రోడ్ నుంచి వస్తారని, రహదారి పొడవునా భద్రత, రహదారు ల వెంబడి చెట్ల పొదలు తొల గించాలని చెప్పారు. కాట్రేపల్లి వద్ద మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పైలాన్ ఏర్పాటు, ఆ తర్వాత మక్తల్ - నారాయణపేట బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ ఏర్పాట్లపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. భూమిపూజ అనంతరం ముఖ్యమంత్రి మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామిని మిగతా 3లో..

# ఆరోగ్యం, ఆర్థిక భద్రతే లక్ష్యంగా ఆరోగ్య బీమా

## - సేవలో శ్రమ,ఇంటిలో భద్రత ,ఇద్దరికీ అవసరం బీమా బలం!



**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 22 (జనం సాక్షి)**
పోలీస్ శాఖలో కీలకంగా పనిచేసే హెూంగార్డుల ఆరోగ్య భద్రత,ఆర్థిక రక్షణ కోసం ఆరోగ్య భీమా అనివార్యమని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్లో శనివారము హెూంగార్డుల సంక్షేమంపై నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆరోగ్య భీమా పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాల వివరాలను తెలియజేశారు. పోలీసు కుటుంబాల మిగతా 3లో..



# గౌరవెల్లి ప్రాజెక్ట్‌పై అడ్డంకులు తొలగిస్తున్నాం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ నవంబర్ 22, జనం సాక్షి :** గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్నీ ప్రధాన అడ్డంకులు తొలగుతున్నాయని, త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జలసౌధలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన గౌరవెల్లి ప్రాజెక్ట్‌పై జరిగిన సమీక్షా సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మిగతా 4లో..

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



**మెదక్ జిల్లాలో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు**

**పండగ వాతావరణం లో చీరలు పంపిణీ కార్యక్రమంకార్మిక, గనుల శాఖ మంత్రి, మెదక్ ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి ఎమ్మెల్యే సునీత రెడ్డి**

**నర్సాపూర్ నవంబర్ 22 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు, సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ మిగతా 10లో..



## జిల్లా స్థాయి ఖోఖోలో కున్సి విద్యార్థుల ప్రతిభ

**కృష్ణ, నవంబర్ 22 (జనం సాక్షి):** జిల్లా స్థాయి ఖో ఖో పోటీల్లో కృష్ణ మండలం కున్సి పి.ఎం.శ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అసమాన ప్రతిభ కనబరిచారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కర్ని లో నవంబర్ 21 న జిల్లా స్థాయి 14 సంవత్సరాల లోపు స్కూల్ గేమ్స్ ఖో-ఖో పోటీలను నిర్వహించారు. అందులో కృష్ణ మండలం నుంచి జిల్లా స్థాయిలో కున్సి పి ఎం శ్రీ జెడ్పీ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని బాలికల విభాగంలో వారి ప్రతిభను కనపర్చి మొదటి స్థానంలో నిలిచారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్, ఖాసీం ఆలీ, ఉష, సౌమ్య, నర్సిములు, సత్య నారాయణరెడ్డి, గీత లు అభినందించారు.

## పోలింగ్ స్టేషన్స్‌లో వసతులు పరిశీలించాలి

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 22 (జనం సాక్షి):** గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ లలో కనీస వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ ఆదేశించారు అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్ జిల్లా పంచాయతీ అధికారి నిఖిల తో కలిసి శనివారం ఎం.పి.డి.ఓ లు ఎంపీవో లు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఇందులో జిల్లాలో అన్ని గ్రామ ల లో గల పోలింగ్ స్టేషన్స్ లో.విద్యుత్ సౌకర్యం, త్రాగు నీరు సౌకర్యం, స్త్రీలకు పురుషులు విడిగా మరుగుదొడ్లు సౌకర్యం, వికలాంగులు వృద్ధులకు రాంప్ సౌకర్యం, కంపౌండ్ సౌకర్యం, వసతులు పరిశీలన చేసి మధ్యాహ్నం వరకు రిపోర్ట్ అంద చేయాలని ఆదేశించారు.

## ఖిల్లాకు చేరిన ఇందిరమ్మ చీరలు



**ఖిల్లా ఘనపూరం, నవంబర్ 22,(జనం సాక్షి):** ఖిల్లా ఘనపూరం మండల కేంద్రం లోని మండల సమైక్య భవనానికి ప్రభుత్వం మహిళలకు అందించే ఇందిరమ్మ చీరలు వచ్చాయి అని వాటిని అన్ని గ్రామ పంచాయతీ లకు పంపడం జరిగింది అని ఏ. పి. ఎమ్. నాగరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దాదాపు 8,250 చీరలు ఇప్పటికే వచ్చాయి అని త్వరలోనే మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చీరాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని చీరాల పంపిణీ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తుడి మేఘా రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొననున్నారని తెలిపారు.

## తూడుకుర్తి గ్రామ సర్పంచ్ స్థానాన్ని షెడ్యూల్ కులాలకు కేటాయించాలి : బిఎస్పీ

**నాగర్ కర్నూల్, నవంబర్ 22(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ మండలం, తూడుకుర్తి గ్రామాన్ని షెడ్యూల్ కులాలకు కేటాయించాలని బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్ డి ఓ) కె. సురేష్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ మాజీ రాష్ట్ర ఈసీ మెంబర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ, 1994లో పంచాయతీరాజ్ చట్టం వచ్చినప్పటి నుండి నేటి వరకూ తూడుకుర్తి గ్రామ సర్పంచ్ స్థానాన్ని షెడ్యూల్ కులాలకు కేటాయించలేదన్నారు. 1994లో పంచాయతీ రాజ్ చట్టం వచ్చినప్పటి నుండి నేటి వరకూ తూడుకుర్తి గ్రామ షెడ్యూల్ కులాల ప్రజలు ఎవ్వరూ కూడా ఉప సర్పంచ్



పదవి చేపట్టలేదన్నారు. 1994లో పంచాయతీరాజ్ చట్టం వచ్చినప్పటి నుండి నేటి వరకూ తూడుకుర్తి గ్రామ షెడ్యూల్ కులాల ప్రజలు ఎవ్వరు కూడా కారోబార్ పదవి చేపట్ట లేదన్నారు. తూడుకుర్తి గ్రామ పంచాయతీలో షెడ్యూల్ కులాల ప్రజల వాటా కేవలం పారిశ్యుద్ద కార్మికులుగా, గ్రామ రెవిన్యూ సహాయకులు గా మాత్రమే ఉందన్నారు. రోటేషన్ పద్దతిలో కూడా ఏనాడూ షెడ్యూల్ కులాలకు సర్పంచ్ స్థానం రిజర్వ్ అవ్వలేదని కాబట్టి అధికారులు, గ్రామానికే చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కూడా షెడ్యూల్ కులాలకు సర్పంచ్ స్థానం కేటాయించేలా కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ సి. కళ్యాణ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ హర్ష ముదిరాజ్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీను, అసెంబ్లీ అధ్యక్షులు నాగేష్, నాయకులు సురేష్, శ్రీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## 13న లోక్ అదాలత్

**రాజీతో కేసుల సత్వర పరిష్కారం**
**పీడీజే బోయ శ్రీనివాసులు**




**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 22(జనం సాక్షి):** వచ్చే నెల డిసెంబర్ 13న రాజిమార్గం ద్వారా కేసుల పరిష్కారం చేయనున్నట్లు నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలమేరకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని శనివారం జరిగిన కోఆర్డినే షన్ మీటింగ్లో డిసెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశింషి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబ డునని న్యాయమూర్తులకు, పోలీస్ అధికారులకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలి తెలిపారు. పరిష్కారం తగిన కేసులు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తెలిపారు. తదుపరి ఎగ్జిక్యూషన్ పిటిషన్, క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్,ఎన్ ఐ ఆక్ట్ పెండింగ్ పెండింగ్ కేసులగురించి ఆరాదీశారు. తదుపరి ఎన్ బి దబ్ల్యు కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమ న్నారు.ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ డి ఎల్ ఎస్ ఏ వింధ్య నాయక్, డిఎస్పీ. లింగయ్య ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## గుంతల్లో ఇరుక్కుపోయిన వాహనం



**మక్తల్, నవంబర్ 22 (జనంసాక్షి)** మక్తల్ నుంచి నారాయణపేట జిల్లా కేంద్రంకు వెళ్లే రహదారి అధ్వాన్న స్థితికి చేరుకుంది. మక్తల్ పట్టణంలోని నారాయణ పేట క్రాస్ రోడ్ నుంచి నారాయణపేటకు వెళ్లే రహదారి దాదాపు అర కిలోమీటర్ పెద్దపెద్ద గుంతలు పడి అధ్వాన్న పరిస్థితి నెలకొంది. ఆర్ అండ్ బి అధికారులు ఏమాత్రం చలనం లేకుండా పోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ రోడ్డుపై ప్రతినిత్యం వందలాది వాహనాలో తిరుగుతూ రోజు ఏదో ఒక వాహనం గుంతల్లో ఇరుక్కుని అవస్థలు పాలు కావడం పరిపాటిగా మారింది. శనివారం మరోసారి ఓ వాహనం ఈ రోడ్డు గుంతల్లో ఇరుక్కుపో యింది. వాహనాన్ని బయటకు తీసేందుకు డ్రైవర్ నానా అవతలపడ్డప్పటికీ బయటికి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. చాలా సేపు ప్రయత్నించినా వాహనం బయటకు రాలేదు. దాదాపు పెద్ద మొత్తంలో లారీ మరమ్మతులకు ఖర్చు అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త రోడ్డు వేయకపోయినా పర్వాలేదు కానీ కనీసం మరమ్మతులు చేపట్టినా ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశం లేకుండా పోతుందని వాహనదారులు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా కనీసం రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లా పోలీసులకు వీక్లీ పరేడ్ నిర్వహణ : సీఐ



**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 22 (జనం సాక్షి):** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు కోస్గి సీఐ సైదులు ఆధ్వర్యంలో శనివారం ఉదయం జిల్లా పోలీస్ పరోడ్ మైదానంలో పోలీసు సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు.

ఈ సందర్భం గా పోలీ సులకు ఫుట్ డ్రిల్, వెపన్ డ్రిల్ నిర్వహి ంచారు. విధి నిర్వహణలో ఆయుధాల విని యోగ నైపుణ్యాలు, ప్రజల భద్రతాలో తీసుకోవల సిన నియమాలు, పోలీసుల క్రమశిక్షణ సమయ పాలన యూనిఫామ్ నిట్ టర్నవట్ కచ్చితంగా పాటించాలని తదితర విషయాల గురించి పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం మాబ్ ఆపరే షన్ ప్రాక్టీస్ నిర్వహించి అసాంఘిక ఘటనలు, హఠాత్పరిస్థితులు, పెద్ద ఎత్తున జరిగే గందరగోళాల ను ఎలా నియంత్రించాలి అనే అంశంపై సిబ్బందికి ప్రత్యక్ష శిక్షణ నిర్వహి ంచారు.

ఈ సందర్భంగా సీఐ సైదులు మా ట్లాడుతూ ప్రతి పోలీసు సిబ్బంది విధి నిర్వ హణలో ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండటానికి వీక్లీ పరేడ్ అత్యంత కీలకం అని విధి నిర్వ హణలో క్రమశిక్షణతో ఉంటూ శారీ రకంగా మానసి కంగా దృఢంగా ఉండాలని అన్నారు. శాంతిభద్రత పరిర క్షణలో కఠినంగా ఉంటూ ప్రజ లతో పెండ్లి పుల్ సింగ్ పాటిం చాలని సిఐ అన్నారు.పరేడ్ కార్యక్రమంలో ఎస్సైలు రాముడు, అశోక్ బాబు , రమేష్, శివశంకర్, మద్దయ్య, శ్వేత, శిరీష, హెడ్ కానిస్టేబు ల్‌లు, కానిస్టేబుల్‌లు, పాల్గొన్నారు.

# ఆరోగ్యం, ఆర్థిక భద్రతే లక్ష్యంగా ఆరోగ్య బీమా

ఆరోగ్య భద్రతను మరింత బలోపేతం చేసే మార్గాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో ముఖ్య భూమిక పోషించే హెూంగార్డులు ఆరోగ్యంగా, ఆర్థికంగా భద్రంగా ఉండటం మా తొలి బాధ్యత. సేవలో నిమగ్నం అయ్యే సమయంలో అనారోగ్యం ఎదురైనా, ఆరోగ్య బీమా రక్షణ కవచంలా నిలుస్తుంది. చిన్న సమస్యలు పెద్ద భారంగా మారకుండా ముందస్తు భీమా అత్యవసరం. మీ ఆరోగ్యం మీ కుటుంబ ఆనందం. అందరూ బీమా తీసుకొని భద్రతను పెంపొందించుకో వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ ఎ.ఓ. బి.సతీష్ కుమార్, ఆర్.ఎస్సై. విజయభాస్కర్, బ్యాంకు అధికారులు డి.యమ్.శ్రీనాథ్, శ్రీనివాసులు, నాగరాజు, హెూంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రతి గింజ కొంటామనీ గన్ని బ్యాగులు ఇవ్వరా?**

నారాయణపేట నవంబర్ 22(జనం సాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజ కొంటామని చెప్పి ఇప్పుడు రైతులకు గన్నీ బ్యాగులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాదని నారా యణపేట జిల్లా బిజెపి ఉపా ధ్యక్షుడు కే.శ్రీనివాసులు ఒక ప్రకటనలో విమర్శించారు. గన్నీ బ్యాగులూ లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారనీ అన్నారు. వరి ధాన్యం కొనేది గిట్టుబాటు ధర ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే నని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం ధాన్యం కొంటుందని రైతులకు బోనస్ ఇస్తున్నదని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నా రు. గతంలో ప్రకటించిన బోన స్ కు ఇప్పటికీ దిక్కులేని విమర్శించారు. ఈ సారి కూడా బోనస్ ఇస్తామని చెప్పి రైతు లకు గన్ని బ్యాగులు ఇవ్వకుం డా రైతులు కొనుగోలు కేంద్రా ల్లో విక్రయించకుండ కుట్ర చేస్తున్నదని అన్నారు. గన్ని బ్యాగులు రైతులకు ఇస్తే రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తారనీ అప్పుడు బోన స్ ఇవ్వాల్సి వస్తుందని బోగ స్ కొనుగోలు కేంద్రాలు ఏర్పా టు చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శు ద్ధి ఉంటే రైతులకు సరిపడా గన్ని బ్యాగులు సరఫరా చేసి ప్రతి గింజ కొని బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశా రు. లేకపోతే రైతులే ఈ ప్రభుత్వానికి బుద్ది చెబుతా రని హెచ్చరించారు.

# ఆలయంలో అన్నదానం

**- నిర్వహించిన మాజీ సర్పంచ్ కాంతారెడ్డి**

**మానవపాడు, నవంబర్ 22 (జనం సాక్షి)**

అమరవాయి గ్రామంలో మాజీ సర్పంచ్ బురుజుల కాంతారెడ్డి ఆధ్వర్యంలో, సుమారు 1000 మంది భక్తులు అన్నదానంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మానవ-పాడు మండల పరిధిలోని అమరవాయిలో శ్రీశ్రీశ్రీ కుంభేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక అమావాస్యను పురస్కరించుకొని సుమారు 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం మాజీ సర్పంచ్ కాంతారెడ్డి వారి కుటుంబ సభ్యులు మరియు మనుమరాలు ఆర్య నిర్వహించారు. దాత మాజీ సర్పంచు బురుజుల కాంతారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి అమావాస్యకు నిర్వహించడం. ప్రతి సోమవారం శివాలయంలో అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా మారింది అని గ్రామస్తులు తెలిపారు. కార్తీక మాసం మొదలు అయినప్పటి నుండి, ప్రతి రోజు స్వామి వారికి భజన, ఉదయం దీపారాధన, సాయంత్రం విశేషాలు నిర్వహించే కార్తీక మాసానికి ముగింపు పలికారు. 34 సంవత్సరాల నుండి మాజీ సర్పంచ్ కాంతరెడ్డి సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు. గ్రామస్తులు ఆయనను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయంలో స్వామివారికి అఖండదీపం ఏర్పాటు చేశారని ఆలయానికి వచ్చిన భక్తులు గ్రామ పెద్దలు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో కుంభేశ్వర స్వామి దేవాలయ పూజారులు, భజన బృందం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు ప్రత్యేక గుర్తింపు పొందిన వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమళ్ళ వెంకటయ్య

**కల్వకుర్తి నవంబర్ 22(జనం సాక్షి) :**

కల్వకుర్తి వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్యను జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్, డి డబ్ల్యు వో రాజేశ్వరి లు. కల్వకుర్తి వృద్ధులకు ఉత్తమ సేవలందిస్తున్నందున జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డీ డబ్ల్యు వో రాజేశ్వరి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో గత 16 సంవత్సరాలుగా వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులకు అన్ని విధాలుగా తోడుగా ఉంటూ, సేవలందిస్తున్న నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య ను అడిషనల్ కలెక్టర్ అమరేందర్, బి డబ్ల్యూ వో రాజేశ్వరి లు అభినందిస్తూ శాలువా సత్కరించారు. వృద్ధులకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు సీనియర్ సిటిజన్స్ నాయకులు, అధికారులు, బిజినపల్లి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు రాణి కుమారి, పలువురు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.




# మైనార్టీ బాలికల పాఠశాలను సందర్శించిన సంక్షేమ శాఖ అధికారి

**మక్తల్, నవంబర్ 22 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాలను శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను, స్టాక్ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గదిలోకి వెళ్లి వంటకు వినియోగించే నిత్యవసర సరకులైన బియ్యం, పప్పు, ఉప్పు, పసుపు, మిరప పొడి, పాలు, నూనె, గుడ్లను పరిశీలించి నాణ్యతను చూశారు. పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం, భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాణి ఎలిజబెత్, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ పోటీలకు గురుకుల విద్యార్థి

**కోహెడ నవంబర్ 22 (జనంసాక్షి):**

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి మేకల విష్ణువర్ధన్ ఇన్స్పైర్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల గైడ్ టీచర్ తిరుపతిరెడ్డి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీలలో సిద్దిపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో " కార్బన్ డయాక్స యిడ్" సంగ్రహించే పరికరం అనే ప్రాజెక్టును ప్రాజెక్టును రూపొందించి రాష్ట్ర స్థాయిలో ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల, కళాశాల, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# 1న మక్తల్‌లో సిఎం రేవంత్ పర్యటన

దర్శించుకుంటారని, ఆలయం వద్ద ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. చివరగా గొల్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ కు సీఎం హాజరు అవు తారని, బహిరంగ సభకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చే ప్రజాప్రతినిధులు, ప్రజల వాహనాలను నిలిపేందుకు అవసరమైన స్థలాన్ని, వీఐపీల వాహనాల పార్కింగ్, మైక్ సెట్, ఎల్ఈడీ తెరల ఏర్పాటు, బహిరంగ సభకు అవసరమైన మిగతా ఏర్పాట్ల పై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో చర్చించి ముఖ్యమంత్రి మినిట్ టూ మినిట్ పర్యటన షెడ్యూల్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటనలో ఎక్కడా ప్రోటోకాల్ తప్పవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిఆర్డిఏ మొగులప్ప, ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీధర్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకట రమణయ్య, పంచాయత్ రాజ్ ఈ ఈ హిర్యా నాయక్, విద్యుత్తు శాఖ ఎస్.ఈ. వెంకటరమణ, డీ. వై.ఎస్.ఓ వెంకటేష్, డీపీఆర్ ఓ రషీద్, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో కేరళ విద్యార్థులు

**మక్తల్, నవంబర్ 22 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ అగ్రవాల్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 21 వరకు హన్మకొండ ఐడిఎల్ పాఠశాలలో జరిగిన 9వ రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో మక్తల్ పట్టణంలోని కేరళ స్కూల్ బాలికలు రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొన్ని మెడల్, ప్రశంసా పత్రాలు పొందినట్లు పాఠశాల డైరెక్టర్ మీరా, ప్రిన్సిపల్ అజయ్యేష్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటిన రింగ్ బాల్ క్రీడాకారిణులను, అందుకు కృషి చేసిన కోచ్ జుట్లరాధికను శనివారం పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, డైరెక్టర్ మీరా, ప్రిన్సిపల్ అజయ్యేష్ ఘనంగా సన్మానించి అభినందించారు. పాఠశాల డైరెక్టర్ మీరా, ప్రిన్సిపల్ అజయ్ బి.గోపాలమును ఘనంగా సన్మానించి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్ని కైట్ క్రీడల్లో ప్రతిభను చాటిన బాలికలను జిల్లా అధ్యక్షురాలు బి. దీప, కోశాధికారి డి. రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో అరుణ, నరేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## గౌరవెల్లి ప్రాజెక్ట్‌పై అడ్డంకులు తొలగిస్తున్నాం

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, హుస్నాబాద్ ప్రాంత రైతాంగానికి శాశ్వత ప్రయోజనం చేకూర్చే గౌరవెల్లి ప్రాజెక్ట్‌పై నెలకొన్న లీగల్ సమస్యను సుప్రీం కోర్టు ఇటీవల పరిష్కరించడం ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు. ప్రాజెక్ట్‌లో నీటిని నిల్వ చేయడం, కాలువలు తవ్వడం కోసం కావలసిన భూసేకరణ, నిధుల కేటాయింపులపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి అంగీకారం తెలిపారని చెప్పారు.

ప్రాజెక్ట్‌లో పునరావాసానికి సంబంధించిన 55 ఎకరాల భూభాగంపై ఇంకా సమస్య ఉన్నప్పటికీ, సంబంధిత కుటుంబాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వద్దకు తీసుకువచ్చి సమస్యను వివరించామని, వారికి త్వరలోనే పరిష్కారం కల్పిస్తామని మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కాలువల కోసం భూసేకరణలో రైతులు సహకరించాలని కోరుతూ, పనులు వేగవంతం చేస్తే గ్రామ గ్రామానికీ గౌరవెల్లి నుండి గోదావరి నీళ్లు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఇప్పటికే బండ్ పనులు పూర్తయ్యాయని, ఇక కాలువల తవ్వకం పూర్తి చేస్తే వ్యవస్థ మొత్తం సిద్ధం కానుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పరంగా అన్ని అంశాలు వెంటనే పరిష్కరించే దిశగా తన కార్యాచరణ కొనసాగుతోందని మంత్రి పునరుద్ఘాటిం చారు. లక్ష ఎకరాలపైగా ఆయకట్టు కలిగిన ఎత్తైన పీఠభూమిలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌ను పూర్తిచేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. “వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్ట్‌ను గత పది సంవత్సరాలుగా కేవలం హామీలతోనే కొనసాగించిన కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. ఎవరినీ నిందించకుండా, మా మాట ప్రకారం ఈ ప్రాంత రైతాంగానికి గౌరవెల్లి నీళ్లను అందించేందుకు కట్టుబడి ఉన్నాం” అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి**

**మక్తల్, నవంబర్ 22 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాలను శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను, స్టాక్ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గదిలోకి వెళ్లి వంటకు వినియోగించే నిత్యవసర సరకులైన బియ్యం, పప్పు, ఉప్పు, పసుపు, మిరప పొడి, పాలు, నూనె, గుడ్లను పరిశీలించి నాణ్యతను చూశారు. పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం, భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాణి ఎలిజబెత్, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## శ్రీమద్భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలలో విద్యార్థులకు బహుమతులు

**మద్దూరు నవంబర్ 22 (జనం సాక్షి)**

డిసెంబర్ 1 గీతాజయంతి ని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ నారాయణపేట్ వారు మద్దూర్ మండలంలో నిర్వహించిన శ్రీమద్భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటిలల్లో విశ్వభారతి స్కూల్ విద్యార్థులు 5 బహుమతులు సాధించారు. శిశు స్థాయి నుండి కె. సాయి సాన్విత తండ్రి కె.రమేష్ మద్దూర్ రెండవ బహుమతి, ప్రాథమిక స్థాయి నుండి ఎ. ధన్యారెడ్డి తండ్రి ఎ. అనంతరెడ్డి దుప్పటిగట్టు మొదటి బహుమతి, వై.లోహి తాగాయత్రి తండ్రి వై. మహేశ్ ఖమ్మం మూడవ బహుమతి, మాధ్యమిక స్థాయినుండి ఇ. గీతా తండ్రి చంద్రప్ప నర్సాపూర్ మొదటి బహుమతి, కె. నీతూరెడ్డి తండ్రి కె.జితేందర్ రెడ్డి చిన్న పస్లా వాద్ రెండవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి స్కూల్ కరస్పాండెంట్ కె.తిరుపతిరెడ్డి,ప్రిన్సిపాల్ పి.జైపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కె. జ్యోతిరెడ్డి పాల్గొన్నారు.



# మహిళాభివృద్ధికి పెద్దపీట

లాభాలతో నడుస్తున్న నారాయణ పేట మహిళా పెట్రోల్ బంక్ ను సందర్శించాలని, నారాయణ పేట మహిళా పెట్రోల్ బంక్ ను మోడల్ గా తీసుకుని మీరు మీ మీ జిల్లాల్లో పెట్రోల్ బంక్ లను ఏర్పాటు చేసుకోవాలని ఇతర జిల్లాల మహిళా సమాఖ్య సభ్యులకు తెలపడం మన జిల్లాకు గర్వ కారణం అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డిఆర్డిఓ మొగులప్ప, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ అనిల్, డీ పీఎంలు, ఏపీఎంలు, మక్తల్ కు చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





**మహిళల ఉన్నతి.. తెలంగాణ ప్రగతి**

**రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**వనపర్తి బ్యూరో నవంబర్22 జనంసాక్షి**

వనపర్తి జిల్లా ఇంతకుముందు ఎట్లా ఉండేది మరి ఇప్పుడు ఎట్లా ఉన్నదో మహిళలు ఒకసారి గుర్తించాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగ శనివారం అమర్చింత, ఆత్మకూరు మండలాలకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్లో నిర్వహించగా రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఒక్కసారి ఆలోచించాలని ఇంతకుముందు ప్రభుత్వములో మహిళలకు ఎలా ఉన్నది ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఎలా ఉందో మార్పును గమనించాలని కోరారు. గత పది సంవత్సరాల్లో మహిళా సంఘాల్ని నిర్వీర్యం చేశారని మళ్లీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింద న్నారు. గత ప్రభుత్వంలో దురదృష్టవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే వారు తీసుకున్న రుణాన్ని తిరిగి వసూలు చేసే వారిని, కానీ ప్రజా ప్రభుత్వంలో మహిళ ప్రమాద వశాత్తూ చనిపోతే తీసుకున్న రుణము మాఫీ చేయడంతో పాటుగా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పావలా వడ్డీ రుణాలు ఇవ్వడం జరుగుతుందని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగింది. పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలు తీసుకుంటారని ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు మహిళలకే ఇస్తున్నట్లు చెప్పారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని అన్నారు. కృష్ణా నది పై హై లెవల్ వంతెన నిర్మించి రాకపోకలు సాగించాలని 60 ఏళ్ల కల త్వరలో సాకారం కాబోతుంది అన్నారు. రూ. 123 కోట్ల వ్యయంతో డిసెంబర్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయబోతున్నారని చెప్పారు. రూ. 90 కోట్ల వ్యయంతో ఒక ఆక్వా కల్చర్ కట్టబోతున్నట్లు వెల్లడించారు. ఆత్మకూరు, అమర్చింత మండలా లకు కలిపి 1400 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, అందరూ త్వరగా ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. ఆత్మకూరు లో డయాలసిస్ వ్యాధిగ్రస్తులు ఇతర ప్రాంతాలకు వెళ్లి అవస్తలు పడకుండా నేడు ఆత్మకూరులోనే నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం చేసుకుంటున్నామని తెలిపారు. డయాలసిస్ సెంటరు కు జనరేటర్, కంటైనర్ ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ కు కృత్ఙతలు తెలిపారు. వచ్చే రెండేళ్లలో ప్రతి మండలానికి బిటి రోడ్లు వేయించడం జరుగుతోందని హామీ ఇచ్చారు. మస్తిపూర్ గ్రామంలో సీసీ రోడ్లు వేయించినట్లు తెలిపారు. రెండు మండలాల్లో ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసే బాధ్యత తనపై ఉందని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రతి ఒక మహిళకు ఉచిత చీర ఇవ్వడం చాలా సంతోషం కలిగిస్తుందన్నారు. 10500 మంది చేనేత కార్మి కులు కష్టపడి నాణ్యమైన చీరలు తయారు చేసినట్లు చెప్పారు. జిల్లాలో మహి ళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. మహిళల అభివృద్ధికి క్యాంటీన్లు, మహిళా సంఘాలకు పెబ్రేరులో పెట్రోల్ బంక్ మంజూరు చేసినట్లు చెప్పారు . మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు.

**రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ (సాట్స్) చైర్మన్ కె. శివసేన రెడ్డి తో కలిసి ఓపెన్ జిమ్, డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి**

ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ. 10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్ కే.శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభో త్సవం చేశారు. సరదాగా వ్యాయామం చేసారు. అనంతరం ఆత్మకూరులో మున్సిపాలిటీ పరిధిలో 37 మంది మహిళలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులను మంత్రి చేతులమీదుగా అందజేశారు. అందరూ త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం ఆత్మకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఉచిత డయాలసిస్ సెంటర్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. డిసెంబర్1న రాష్ట్ర ముఖ్యమంత్రి శంఖు స్థాపన చేయనున్న హైలెవల్ బ్రిడ్జి ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. మార్కెట్ కమిటి చైర్మన్ రాహమతుల్ల, గీత కార్మికుల సంఘం రాష్ట్ర చైర్మన్ నాగరాజు, అడిషనల్ డిఆర్‌డిఓ సరోజ, తహసిల్దార్ చాంద్ పాషా, ఎంపీడీఓ శ్రీపాద్, మండల ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









# విద్యార్థులు అసమానతలపై కొట్లాడాలి

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య




**నారాయణపేట నవంబర్22(జనం సాక్షి):** ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నారాయణ పేట్ జిల్లా మూడవ మహాసభలసందర్భంగా శనివారం స్థానిక మెట్రో పంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఎస్.సాయి కుమార్ అధ్యక్షతన జరిగిన విద్యార్థి బహిరంగ సభకు ముఖ్య వక్తగా హాజరైన గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుతో పాటు సమాజంలోని అనేక అసమానతలపై విద్యార్థులు కొట్లాడాలని తలకిందులుగా ఉన్న సమాజాన్ని సరి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. దేశంలో ఎలాంటి సామాజిక సమస్యలు ఉన్నాయి వాటిని ఎలా పరిష్కరిం చుకోవాలి అని ఆలోచించాలి. మన ప్రజాస్వామ్య దేశంలో మీరు ఉన్నత ఉద్యోగాలు సంపాదిస్తూనే మన పాలకులు ఎలా పాలన కొనసాగిస్తున్నారు. అది ఎవరికి ఉపయోగం గా ఉన్నది అని చూడాలి. మన దేశంలో విద్యను, వైద్యాన్ని ఇలా ప్రతి రంగాన్ని పాలకులు ప్రయివేట్ కు అప్పచెపుతున్నారు. ఇలా చేస్తే మన లాంటి పేద మధ్యతరగతి విద్యార్థుల కు విద్యా అందకుండా పోతుంది ఫలితంగా మనం ఇంకా వెనకపడి పోతాం ఇది తప్పు అని ప్రతి విద్యార్థి నినదించాలి వారు అన్నారు.

విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూనే మీ తల్లి దండ్రులు ఎదుర్కొంటున్న అనేక అంశాలపై గిట్టుబాటు ధరలు, స్త్రీ పురుష అసమానతలు,కుల మత తారతమ్యాలు, అనేక అంశాలపై ఆలోచించి పరిష్కరించుకోవాలన్నారు. మీ పోరాటాలకు మేము నిరంతరం తోడుగా ఉంటామని ముందుకెళ్లాలని అన్నారు. ఎం.హన్మేష్ మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్ళు దాటినా కూడా ఇంకా మాకు నాణ్యమైన ఉచిత విద్యా కావాలని నిన్నదిస్తున్నాం అంటే ఈ పాలకులకు మన పై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతున్నది,ఆనాడు స్వతంత్రం వచ్చిన మరుసటి రోజే ప్రతిఒక్కరికి నాణ్యమైన ఉచిత విద్యా అందిస్తామని రాజ్యాంగం లో రాసుకున్నాము నేటికీ దానిని పాలకులు అమలు చేయడం లేదంటే ఎంత దౌర్భాగ్యం అన్నారు. ఈ నారాయణ పేట ప్రాంతం అన్నిరకాలుగా అన్ని రంగాలలో అత్యంత వెనుక బడి ఉన్నది దీనిని అభివృద్ధి చేయాలనే ఆలోచన ఒక్కరికి లేదు అన్నారు.మనకు సరిఅయిన విద్యా అందిస్తే మనం ఎలా బ్రతకాలో మనం నిర్ణఇంచుకుంటాము. ఈ స్వతంత్రత పాలకులకు నచ్చదు అందుకే అభివృద్ధి చేయడం లేదు అన్నారు. విద్యను శ్రీ చైతన్య, నారాయణ, బాష్యం లాంటి ప్రయివేట్ కార్పొరేట్ లకు అప్పచెప్పడం మూలంగా పేదలు విద్యా ను కొనుక్కోలేక విద్యకు దూరం అవుతున్నారు అన్నారు. అలా కాకుండా ప్రతి విద్యార్థి కి విద్యా అందరి దేశం ముందుకు పోవాలంటే ప్రతి వ్యక్తికి ప్రభుత్వం విద్య అందించాలని అందుకు మనం గట్టిగా కొట్లాడాలని పిలుపు నిచ్చారు. పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె. పృథ్విమాట్లాడుతూ నేడు మన తెలంగాణ రాష్ట్రంలో దాదాపు మూడు వేల కోట్లు స్కాలర్షిప్, ఫీజురింబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయి. విడుదల చేయడం లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచడం లేదు. టీచర్, అధ్యాపక, ప్రొపెసర్ పోస్టులు,బర్తిచేయడం లేదు. ఇలా విద్యా రంగాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టిస్తు పేదలకు విద్యను దూరం చేస్తున్నాడు అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పాఠ్యంశాలలో అశాస్త్రీయ అంశాలను చొప్పించి దేశాన్ని అణాగరికంలోకి తీసుకెళ్లుతున్నాడు అన్నారు. నినివ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ ల సందర్భంగా ఉదయం పదకొండు గంటలకు స్థానిక ప్రెస్ క్లబ్ నుండి విద్యార్థి ప్రదర్శన ప్రారంభం అయి పాత బస్టాండ్ నర్సిరెడ్డి చౌక్, కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌక్ మీదుగా మెట్రో హాల్ చేరుకొని సభ నిర్వహించారు.ఈ మహాసభ లో పి డి ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్. ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ నాగేష్, ప్రముఖ న్యాయవాది ఎం కాళేశ్వర్. పి డి ఎస్ యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి బోయిన్ పల్లి రాము. మాజీ రాష్ట్ర అధ్యక్షులు పి. రామకృష్ణ. మాస్ లైన్ పార్టీ మక్తల్ డివిజన్ కార్యదర్శి ఏ. సలీమ్, నారాయణ పేట్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి బి. అజయ్ కుమార్. జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య. బి. వెంకటేష్. ఉపాధ్యక్షులు గౌస్. జిల్లా కోశాధికారి బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం ఎస్సై



**హుస్నాబాద్, నవంబర్ 22, జనం సాక్షి:** గ్రామాల్లో నేరాలను తగ్గించడంలో సీసీ కెమెరాలు అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయని హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కూచనపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. కూచనపల్లి గ్రామంలో 7 సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసు సిబ్బందితో సమానంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఏదైనా దొంగతనం లేదా సంఘటన జరిగినప్పుడు సీసీ కెమెరాలు ఉంటే నిందితులను తక్షణమే గుర్తించి కేసులను వేగంగా ఛేదించగల అవకాశం ఉంటుందని చెప్పారు. నేరాలు లేని వాతావరణం కోసం ప్రతి గ్రామంలోనూ సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని ప్రజలను కోరారు.

# బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**మొగుడంపల్లి, నవంబర్ 22 (జనం సాక్షి)** మండల పరిధిలోని ధనశ్రీ గ్రామంలో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా రైతు కామ్రెడ్డి మల్ రెడ్డి ఇల్లు దగ్ధమైన ఘటనపై ఎమ్మెల్యే మాణిక్ రావు శనివారం ఉదయం సందర్శించి బాధితులను పరామర్శించారు. బాధితులు నివసించిన ఇల్లు పూర్తిగా దగ్ధమవడంతో వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎమ్మెల్యే వారి పరిస్థితిని తెలుసుకుని, ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న అన్ని విధాల సాయం అందించబడుతుందని భరోసా ఇచ్చారు. గ్రామస్తులతో మాట్లాడి అగ్నిప్రమాదం ఎలా జరిగింది, ఎంత నష్టం జరిగింది అనే విషయాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట వచ్చిన స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఎమ్మెల్యే మాణిక్ రావు బాధితులకు మాట్లాడుతూ ఈ అనుకోని ప్రమాదంలో మీరు కోల్పోయింది తిరిగి ఇవ్వడం



సాధ్యం కాకపోయినా, ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. తక్షణ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.



# అంగరంగ వైభవంగా అమ్మవారికి కుంబాభిషేకం

**నిజాంపేట్ నవంబర్ 22 (జనం సాక్షి)** సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని గిరిజనలు అనుసరిస్తున్నారు నిత్యం ధర్మక కార్యక్రమాలతో సన్మార్గం క్రమశిక్షణ వైపు నడుచుకుంటున్నారు. నిజాంపేట్ మండలం బల్లం చేల్మా తండాలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈనెల 23న తండాలో శ్రీ విశ్వపాలిని జ్వాలాముఖి భవాని సమేత సేవాలాల్ మహారాజ్ మహా మందిరం 13వ వార్షికోత్సవం నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్, మందిరం ధర్మకర్త మూడ్ లలితా కిషన్ ఆధ్వర్యంలో వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల నేపథ్యంలో ఆదివారం శివ పార్వతి కళ్యాణం లలిత సహస్రనామ కుంకుమార్చన బోనాల ఊరేగింపు మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు తెలిపారు.

# కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మంచాల చిరంజీవులు కు ఎంపీ పరామర్శ



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 22 :** చేర్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నేత, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంచాల చిరంజీవులు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ హాస్పిటల్లో వైద్య చికిత్స అనంతరం చేర్యాల పట్టణంలోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న చిరంజీవులును శనివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని ఇచ్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎంపీ వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# తల్లికి తలకొరివి పెట్టిన కుమార్తె



**చేర్యాల (జనంసాక్షి)నవంబర్ 22 :** చేర్యాల మండలంలోని కమలాయపల్లి గ్రామానికి చెందిన జక్కుల వెంకవ్వ(80) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా భర్త చనిపోయారు. వారికి ముగ్గులు కుమార్తెలు కావడంతో కుమార్తె పద్మ తలకొరివి పెట్టారు. అంత్యక్రియలకు హాజరైన బంధువులు, గ్రామస్తులు కంటతడి పెట్టారు. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు వజ్రోజు శంకరా చారి పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.3000 వేల సహాయం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి, శనిగరం ఎల్లం,గంధమల్ల కనుకయ్య, సీరిమల్ల తిరుపతి, ఒరుగంటి శంకర్,జక్కుల ఎల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు పంపిణీ



**నంగునూర్, నవంబర్ 22 (జనం సాక్షి)**

ఇందిరా మహిళా శక్తి లో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు యూనిఫామ్ అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లో ఉన్న సంఘ సభ్యులందరికీ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని తహసిల్దార్ మాధవి అన్నారు. శనివారం మండల పరిధిలోని ముంద్రాయి పాలమాకుల గ్రామాలలో ఆమె పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు. వెంకటాపూర్ గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు కాంగ్రెస్ నాయకులు తిరుపతి మహిళలకు చీరలు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తిలో భాగంగా ప్రతి మహిళకు చీరలను అందజేస్తుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని నేడు, రేపు అందరికీ చీరలు అందజే యడం జరుగుతుందని ఆన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలో ఎంఈఓ దేశ్ రెడ్డి ఏపీఎం శ్రీనివాస్ సీసీలు లింగం. శ్రీనివాస్, మల్లేశం, సేనాపతి, ప్రేమలత ఆయా గ్రామాల పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ సెక్రటరీలు వివో ఏలు మహిళలు పాల్గొన్నారు.

# మంచినీటికి ఇబ్బంది కాకుండా సింగూరు ప్రాజెక్టు మరమ్మతులు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**సంగారెడ్డి, నవంబర్ 22 (జనం సాక్షి)**




ప్రజలకు మంచినీటికి, రైతులకు వ్యవసాయానికి ఇబ్బంది కాకుండా సింగూరు ప్రాజెక్టు మరమత్తు పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను కోరారు. శనివారం సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం సింగూర్ ప్రాజెక్టుపై సంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజాంబాద్ జిల్లాల ప్రజలు మంచినీటి కోసం ఆధారపడి ఉన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 16టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఆ నీటిని త్రాగు, సాగు కేటాయించి వినియోగించేటట్లుగా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. సింగూర్ నీటిని వృధా చేయకుండా వ్యవసాయానికి మళ్ళిచ్చే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. జిల్లాలో గతంలో లాగా తాగునీటి ఎద్దడి రాకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలన్నారు. సిపిఎం నాయకులు నర్సింలు, కృష్ణ పాల్గొన్నారు.

# విత్తన చట్టం 2025 పై అవగాహన

**జిల్లా వ్యవసాయ అధికారి కే. శివప్రసాద్**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 22( జనం సాక్షి)**



నూతన విత్తన చట్టం-2025 ముసాయిదాపై అవగాహన, అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జాయింట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కే. శివప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నూతన విత్తన చట్టం-2025 ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు, నర్సరీ మొక్కలు అందుబాటులోకి తేవడం, నకిలీ విత్తనాల నియంత్రణ, విత్తనాల దిగుమతుల సరళీకరణ, అలాగే రైతుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు. విత్తన నాణ్యతపైన నియంత్రణ, వాణిజ్య సరళీకరణ, అలాగే ఉల్లంఘనలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ చట్టంలో పలు నిబంధనలు చేర్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించేముందు రైతులు, లబ్ధిదారులు, పరిశ్రమల ప్రతినిధులు వంటి ప్రయోజనకారుల అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా ముసాయిదాలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత చట్టంలో పది అధ్యాయాలు, 48 విభాగాలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం నోటిఫై చేసిన విత్తన రకాలపైనే నియంత్రణ అధికారాలు ఉంటాయని వెల్లడించారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం బసంతపూర్ (చెరుకు) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ కె. రాహుల్ విశ్వకర్మ, తెలంగాణ మంజీర రైతు సమైక్య టి. పృథ్వీరాజ్, తెలంగాణ రైతు రక్షణ సమితి కే. రాఘవేందర్ రెడ్డి, సీడ్ సర్టిఫికేషన్ విభాగం ఫస్ట్ అండ్ డైరెక్టర్ ఎం. శివప్రసాద్, హార్టికల్చర్ అధికారి టీస్ స్పందన, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలి



**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్**

**సదాశివపేట నవంబర్22(జనం సాక్షి)**

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ అమలు చేస్తామని విడుదల చేసిన నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు ఆఫీస్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ కాపీలను నేడు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అన్నారు. అనేక సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడుదాలకు అనుకూలంగా తయారు చేసింది అన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చింది అన్నారు. కార్మికుల యొక్క శ్రమ, శక్తిని పెట్టుబడుదారులకు దారాదత్తం చేయడానికి, పెట్టుబడుదారుల లాభాల కోసమే కార్మిక చట్టాలను మార్చింది ధ్వజమెత్తారు. యూనియన్ లేని స్థలంగా ఉండాలని యూనియన్లను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనీ ,కార్పొరేట్ సంస్థల వ్యాపారం కోసమే వారి అభివృద్ధి కోసమే కార్మిక హక్కులను మొత్తం కాల రాస్తుంది అన్నారు. తక్షణమే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని ,లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు నర్సింలు ,కృష్ణమూర్తి, హరికృష్ణ, మోహన్ చారి ,శ్రీనివాస్ మూర్తి, నాగరాజు చౌదరి, మహేష్, రుక్కమ్మ, లక్ష్మి ,మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు ట్రాక్టర్ క్రింద పడి మహిళ మృతి

**మొగుడంపల్లి,నవంబర్ 22 (జనం సాక్షి)**



మొగుడంపల్లి మండల పరిధిలోని ధనశ్రీ గ్రామంలో చెరుకు తీయడం పనిలో దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది. చెరుకు లోడింగ్ పనిలో ఉన్న సమయంలో ట్రాక్టర్ వెనక్కి తీసే క్రమంలో అప్రమత్తం లేకపోవడంతో రైతు మహిళ మంగలి లక్ష్మి ట్రాక్టర్ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. సంగ్రహ సమాచారం ప్రకారంచెరుకు తీయడం, లోడింగ్ పనులకు వచ్చిన ఆ మహిళ ట్రాక్టర్ కు ప్రమాదకరంగా దగ్గరగా ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే గ్రామస్థులు అక్కడికి చేరుకుని ట్రాక్టర్‌ను ఆపినప్పటికీ అప్పటికే మహిళ తీవ్ర గాయాలతో మృతి చెందింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పరిస్థితిని పరిశీలిం చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా పనిస్థలంలో భద్రతా చర్యల లోపమా? అనే కోణాల్లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రావి ఆకుపై సత్యసాయి బాబా శతజయంతి చిత్రం

**నాగల్గిద్ద నవంబర్ 22 (జనం సాక్షి)**

సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఖేడ్ కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ రావి ఆకుపై బాబా చిత్రంతో పాటు, అన్ని మతాలకు సం%ట%బంధించిన లోగో చిత్రాలు రూపొందించి ఆవిష్కరించారు. కులమతాలకు అతీతంగా ఎదగడానికి అన్ని జాతుల వారికి ఆయన ప్రేరేపించారని పేర్కొన్నారు. అందర్నీ ప్రేమించు అందరికీ సేవ చేయు అని సూత్రాన్ని చాటి చెప్పారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆకుపై చిత్రంతో సత్యసాయి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి రూ.5.50 లక్షల సహాయం

**నాగలిగిద్ద నవంబర్ 22 (జనం సాక్షి)**

నారాయణఖేడ్ - నాగల్గిద్ద రోడ్డులో జుజాల్పూర్ వద్ద జరిగిన ట్రాక్టర్ - ఆటో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆటో డ్రైవర్ ఎండి అన్వర్ కుటుంబానికి ట్రాక్టర్ యాజమాని శ్రీకాంత్ రూ. 5.50 లక్షల ఆర్థిక సహాయం మాజీ జిల్లా ప్రణాళికా సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్ ఆధ్వర్యంలో శనివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ స్వగృహంలో ప్రకటించారు. ఇందులో భాగంగా రూ. 3 లక్షలు ఇప్పటికే అందజే శారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నాగలిగిద్ద మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, తాహీర్ అలీ తదితరులు పరామర్శించారు.



# వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఘనంగా చీరలు పంపిణీ
## - గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





**గద్వాల నడిగడ్డ,నవంబర్ 22 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు,సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో,ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శనివారం పండుగ వాతావరణం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, గత 15,20 సంవత్సరాలుగా మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆదపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. గోనుపాడు గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు కానుందని,మహిళా సంఘాల సభ్యులు దీని నిర్వహణతో నెలకు సుమారు రూ.3 లక్షల ఆదాయాన్ని ఆర్జించవచ్చు అన్నారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు నడిపేందుకు వీలుగా,వీటిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని,ఫలితంగా మహిళలు బస్సుల యజమానులుగా మారుతున్నారని,పెట్రోల్ బంకుల నిర్వహణ తో కూడా లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా గద్వాలలో త్వరలోనే మహిళ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా రూ. 20 లక్షల వరకు కూడా వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణం అన్నారు. ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు. జిల్లాలో గట్టు, మల్దకల్, అలంపూర్ మండలాల్లోనీ సంఘాలకు బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రూ.30 లక్షల చొప్పున సబ్సిడీ మంజూరు చేసిందని, ఆయా సంఘాలు కేవలం రూ. 6 లక్షలు చెల్లిస్తే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీ ద్వారా నడిపిస్తే, వాటి అద్దెల రూపంలోనూ సంపాదించే అవకాశం ఏర్పడిందన్నారు. ధరూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జిల్లాలో గ్రామ మహిళా సమాఖ్య భవనాలు లేని మిగతా గ్రామాల్లో కూడా భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, ఎంపీడీవోలు శైలజ, కృష్ణమోహన్, తహసిల్దార్ నరేందర్, డిపిఎం అరుణ, ఆయా మండలాల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, సంగీత, ఇతర సభ్యులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు,మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**- మండల అధ్యక్షుడు గోదల బీరయ్య - ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు**

**వీపనగండ్ల, నవంబర్ 23 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల కేంద్రంలో నేడు వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలా లకు చెందిన మహిళలకు వీపనగండ్ల మండల కేంద్రంలో క్రికెట్ క్రీడా మైదానంలో చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, కావలి మహేష్, బసవరాజు గౌడ్, గోపి, పాము రాజశేఖర్, వెంకట్ రెడ్డి తదితరులు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు మండల కేంద్రంలోని ఎర్రకుంట ప్రాంతంలోని క్రికెట్ క్రీడా మైదానంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవుతున్నారని అన్నారు. మూడు మండలాలకు చెందిన మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలకు సంక్షేమ పథకాలలో పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇందిరమ్మ చీరల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజా పాలన ప్రభుత్వంలోనే సాధ్యమని అన్నారు.

## నాలుగు సంవత్సరాల బాలుడు మృతి

**- కన్నీరుతో విలవిలలాడిన తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు**

**మానవపాడు,నవంబర్ 22 (జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రానికి విష్ణు కుమార్ తండ్రి చిన్న వీరన్న వీరి ఫిర్యాదు మేరకు, విష్ణుకుమార్ తన రెండో కుమారుడు కార్తీక్ నాయుడు వయసు నాలుగు సంవత్సరాలు అని తెలుపుతూ.. బీసీ కాలనీలో శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో డ్రైవర్ వెనకాలకు రివర్స్ తీసుకుంటూ ఉంటే వెనకాల ఉన్న కార్తీక్ పైన ట్రాక్టర్ ట్రాలీ పోయి తలకు రక్త గాయమై చనిపోయాడని అని పిర్యాదు కుటుంబ సభ్యులు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనదని మానవపాడు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**వెల్దండ నవంబర్ 22 (జనంసాక్షి) :**
వెల్దండ మండల పరిధిలోని పోచపల్లి గ్రామానికి చెందిన డీలర్ వెంకటయ్య మాతృమూర్తి అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పలువురు బీఆర్ఎస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రూ. 5 వేలు గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మండల మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ రూ.10 వేల రూపాయలు, పోతేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్మ వెంకటరెడ్డి రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్,యువ నాయకులు పోలే అశోక్, తగుళ్ల కొండల్ యాదవ్, శ్రీనివాసులు, బాల్ జంగయ్య, అంజి మాస్టర్, తానేష్ యాదవ్, లింగమయ్య, బొల్లంపల్లి రేషన్ డీలర్ పకాడి జగదీష్, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**రేవల్లి, నవంబర్ 22 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండలంలోని ఏదుట్ల గ్రామానికి చెందిన పల్లె అరుంధతి భర్త బొగాది మహేష్, వయసు (27), గత ఐదు నెలల నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజా వైద్యశాల ముందు గల సాయి మెస్ నందు పనిచేయుటకు ప్రతిరోజు ఉదయం వనపర్తికి వెళ్లి పని చేసిన అనంతరం తిరిగి ఏదుట్ల గ్రామానికి వస్తూ ఉండేది. తేదీ 21-11-2025 రోజున ఉదయం 7 గంటలకు పనికి వెళుతున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. భర్త మహేష్ చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో మహేష్ తన భార్య కనిపించడం లేదని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## ఉలిక్కిపడ్డ నడిగడ్డ

**- భీమరాయుని మరణంపై అనేక అనుమానాలు**

**గద్వాల టౌన్ నవంబర్ 22 (జనంసాక్షి)**





జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలో నందినె గ్రామ మాజీ సర్పంచ్ భీమరాయుడి మోటార్ సైకిల్ ను వెనక నుండి బులోరా వాహనం ఢీ కొట్టినట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం.దాష్ ఇవ్వడానికి ముందు గత రెండు రోజుల నుండి భీమరాయిని హత్య చేయాలని పథకం వేశారు అని నందిన్నె ప్రాంత ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. మృతుడు బతికి ఉంటే తమ ఆటలు సాగవని తమకు రాజకీయ భవిష్యత్తు లేదని కుట్రలు పన్నారని ఆరోపణలు పెల్లు బికుతున్నాయి. భీమరాయుడి మరణానికి ప్రధాన కారణం పొలం తగాదాలా లేక రాజకీయ వైర్యమా దాష్ ఇచ్చింది కిరాయి హంతకులేనా అని నడిగడ్డ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. బులోరా వాహన డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నాడా వాళ్ల అదుపులో ఇద్దరు ఉన్నారని జోరుగా ప్రచారం.బులోరా వాహనం, భీమ రాయుడు పయనిస్తున్న మోటార్ సైకిల్ ఢీ కొనడానికి ముందు ఏబిసి డిఇఎఫ్‌జిహెచ్ అనే వ్యక్తులు బాసులుగా వ్యవహరించారని,వారి కనుసన్నలలో బులోరా డ్రైవర్ ఈ దాష్ ఇచ్చాడని జోరుగా చర్చలు.దాష్ ఇచ్చిన వాహనం కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం చెందినదిగా సమాచారం. ఏది ఏమైనా మరో 24 గంటల్లో పూర్తి వివరాలు పోలీసులు వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.

## బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యుడిగా ఇంద్రకంటి వెంకటేష్

**వీపనగండ్ల, నవంబర్ 22 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులుగా గుర్తింపు కార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బార్ కౌన్సిల్ అసోసియేషన్ సభ్యుడిగా గుర్తింపు పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి మరో అవకాశం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు ఇంద్రకంటి వెంకటేష్ కు అభినందనలు తెలిపారు.

# విజయ్ విజ్ఞాన్ పబ్లికేషన్ ఐదో తరగతి గురుకుల పుస్తకం విడుదల

**- పాల్గొన్న రచయిత అజయ్**

**మానవపాడు, నవంబర్ 22 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని.. విజయ్ విజ్ఞాన్ పబ్లికేషన్ వారి ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష నూతన పుస్తకంను శనివారం విడుదల చేయడం జరిగిందని యూత్ కాంగ్రెస్ మానవపాడు మండల అధ్యక్షుడు కాశపోగు శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా రచయిత అజయ్‌ను ఘనంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కే రవి, యు అనిల్, ఎం రాజేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





## అందరు శిరస్త్రాణం ధరించి ప్రమాదాలనుంచి ప్రాణాలు కాపాడుకోండి

**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్ 22 (జనం సాక్షి):** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అన్ని సెక్షన్ ల సిబ్బంది శిరస్త్రాణం ధరించడం వలన వారికీ పెన్నులు బహుకరించడం జరిగింది. కలెక్టరేట్ సిబ్బందిని ఆదర్శం గా తీసుకొని అన్ని శాఖల సిబ్బంది ఎవరైతే కలెక్టర్ కార్యాలయం ప్రతి రోజు ద్విచక్ర వాహనం తో విధులకు హాజరు అవుతున్నారో వారు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి రావాలని కోరడమైనది. కలెక్టరేట్ ఏ వొ సువర్ణ రాజు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చదవాలి

**- డిఇఓ విజయలక్ష్మి**



**మల్దకల్ నవంబర్ 22 (జనంసాక్షి) :** పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి ప్రణాళికతో 100% ఉత్తీర్ణత లక్ష్యంగా చదువుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి సూచించారు.పాఠశాలల మానిటరింగ్ లో భాగంగా శనివారం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల సముదాయ సమావేశాన్ని సందర్శించిపాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చేపడుతున్న చర్యలకు సంబంధించి రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొనందుకు ఆమె అభినందించి మెడల్స్ బహూకరించారు. పాఠశాల సముదాయ సమావేశంలోని ఉపాధ్యా యులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో యుడైస్, ఫైవ్ పాయింట్ జీరో అవగాహన కార్యక్రమం,లైబ్రరీ పీరియడ్ నిర్వహణ, మధ్యాహ్న భోజన నిర్వహణ తోపాటు పలు కార్యక్రమాలను సజావుగా నిర్వహించడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో రాజీ పడరాదని సూచించారు. మండల విద్యాధికారి సురేష్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్ జిల్లా సమన్వయ అధికారి అంపయ్య,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో పర్యాటక రంగం అభివృద్ధి

**- జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ**

**వీపనగండ్ల, నవంబర్ 23 (జనం సాక్షి )**
గత కొన్ని రోజులుగా సోమశిల నుండి శ్రీశైలం వరకు ప్రారంభించిన లాంజ్ ప్రయాణాన్ని శనివారం విలేకరుల బృందంతో కలిసి సోమశిల గ్రామం నుండి శ్రీశైలం వరకు జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ ఈ సందర్భంగా మాకు ప్రయాణించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక రంగాన్ని చాలా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.తన సొంత నియోజకవర్గంలో సోమశిల నుండి శ్రీశైలం వరకు ప్రజలకు అందుబాటులో ఉండే ధరలను నిర్ణయిస్తూ లాంజ్ ప్రయాణాన్ని ప్రారంభించినట్లు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కృష్ణా నదిలో 6 గంటల పాటు ప్రయాణం చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రకృతిని ఆస్వాదిస్తూ మల్లన్న దర్శనం చేసుకోవాలని అన్నారు.



## మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ కేంద్రం ప్లాంట్ ఏర్పాటు

**– తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు చీరల పంపిణీ**

**గద్వాల టౌన్ నవంబర్ 22 జనంసాక్షి**
గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘం అధ్యక్షురాలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు ఎమ్మెల్యే,కలెక్టర్ చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందనీ గోనుపాడు గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు కానుందని,మహిళా సంఘాల సభ్యులు దీని నిర్వహణతో నెలకు సుమారు రూ.3 లక్షల ఆదాయాన్ని అర్జించవచ్చు అని అన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు నిండిన ఆడపడుచులు అందరికీ ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల్లో లేని ఇతర ఆడబిడ్డలను కూడా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని, ఫలితంగా కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. మహిళలను ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణిస్తారని, ఫలితంగా వారి కుటుంబ అభివృద్ధితోపాటు దేశ ప్రగతిలో ముఖ్య భూమిక వహిస్తారనడంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ,మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్,మాజీ సర్పంచ్ మాజీద్,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిజ్వారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**మల్దకల్ నవంబర్ 22 (జనంసాక్షి)**
జిల్లా కలెక్టర్ అదేశముల మేరకు మండల విద్యాశాఖాధికారి సురేష్ సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ తో కలిసి బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెళ్ళి శనివారం మధ్యాహ్న భోజనమును పరిశీలించి ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు విద్యార్థులు వంట సిబ్బందితో మాట్లాడారు.పాఠశాలకు సరఫరా అయ్యే మధ్యాహ్న భోజనమునకు సంబంధించి బియ్యము బాగా లేనట్లయితే బియ్యమును తిరిగి గోదాముకు పంపించాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితులలో పాడై పోయిన లేదా పురుగులు ఉన్న బియ్యంతో వంట చేయరాదని శుభ్రమైనమంచిగా ఉన్న బియ్యాన్ని వాడుకోవాలన్నారు. దీనికి సంబంధించిన పూర్తి రిపోర్ట్ ను కలెక్టర్ కి అందజేయడం జరుగుతుంది.మండలము లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజనము విషయములో తప్పని సరిగా జాగ్రత్తగా ఉంటూ మెనూ ప్రకారం శుభ్రమైన నాణ్యమైన భోజనమును విద్యార్థులకు అందజేయాలని సూచించారు. లేనిచో నియమ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ



**- మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి**

**నారాయణపేట నవంబర్ 22 (జనం సాక్షి):**
మండలంలోని జాజాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్య క్రమం శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది, నారాయణపేట రూరల్ మండ లానికి మొత్తం 11281 చీరలు రావడం జరిగిందని తెలిపారు. వారు మాట్లాడుతూ ఆదివారం నుండి మండలంలోని అన్ని గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మొగులప్ప ,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు అరుంధతి, కార్యదర్శి అంజమ్మ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి గోవిందమ్మ, పద్మ, గ్రామ పెద్దలు మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్ , రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజేష్, డిపిఎం మాసన్న, ఏపిఎం నారాయణ, సీసీలు , శ్రీనివాస్, లక్ష్మీ, వసంత, మూడు గ్రామైక్య సంఘాల ప్రతినిధులు వివో ఏలు , గ్రామంలోని 80 సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కాలనీలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**మద్దూరు నవంబర్ 22 (జనం సాక్షి)**
మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో శనివారం రోజు అమరగడ్డ బీసీ కాలనీ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న మున్సిపల్ శాఖ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ప్రజలు మీ మీ ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రషర్ మిషన్ పనులు పరిశీలించిన రెవిన్యూ శాఖ అధికారి

**మద్దూరు నవంబర్ 22 (జనం సాక్షి)**
మద్దూరు మున్సిపాలిటీ పట్టణ శివారులో 110 సర్వే నెంబర్ నందు నూతనంగా క్రషర్ మిషన్ ఏర్పాటు చేయబడుతుందని సమాచారంతో గురువారం రోజు ఆయా ప్రాంత రైతులు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రెవెన్యూ శాఖ అధికారులను ఆ ప్రాంతంలో ఎలాంటి పనులు జరగకుండా చూడాలనే సూచనతో శనివారం రోజు మద్దూరు మండల ఆర్ఐ అమరేందర్ శెట్టి క్రషర్ మిషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రస్తుతానికి ఇక్కడ ఎలాంటి పనులు జరపవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతా రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ






**అమరచింత జనం సాక్షి నవంబర్ 22**
అమరచింత ఆత్మకూరు పట్టణంలో జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగ శనివారం అమరచింత ఆత్మకూరు మండలాలకు సంబం ధించిన మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గత ప్రభుత్వ ములో మహిళలకు ప్రాధాన్యత ఎలా ఉన్నది ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఎలా ఉందో మార్పును గమనించాలని కోరారు. గత పది సంవత్సరాల్లో మహిళా సంఘాల్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. మళ్లీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో దురదృష్టవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే వారు తీసుకున్న రుణాన్ని తిరిగి వసూలు చేసే వారని, కానీ ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వంలో మహిళ ప్రమాద వశాత్తూ చనిపోతే తీసుకున్న రుణము మాఫీ చేయడంతో పాటుగా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పావలా వడ్డీ రుణాలు,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల కల్పన ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహన, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళలు కుటుంబ బాధ్యతలు తీసుకుంటారని ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు మహిళలకే ఇస్తున్నట్లు చెప్పారు.

18 సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు.

మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని తెలిపారు. కృష్ణా నది పై హై లెవల్ వంతెన నిర్మించి రాకపోకలు సాగించాలనే 60 ఏళ్ల కల త్వరలో సాకారం కాబోతుందన్నారు.

123 కోట్ల వ్యయంతో డిసెంబర్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి చే బ్రిడ్జి కి శంకుస్థాపన చేయబోతున్నారని మంత్రి తెలియజేశారు. రూ. 90 కోట్ల వ్యయంతో ఒక ఆక్వా కల్చర్ నిర్మించబోతున్నట్లు వెల్లడించారు.

ఆత్మకూరు, అమరచింత మండలాలకు కలిపి 1400 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, అందరూ త్వరగా ఇళ్లు కట్టుకోవాలని సూచించారు.

ఆత్మకూరు లో డయాలసిస్ వ్యాధిగ్రస్తులు ఇతర ప్రాంతాలకు వెళ్లి అవస్తలు పడకుండా నేడు ఆత్మకూరులోనే నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంభించామని తెలిపారు.

డయాలసిస్ సెంటరు కు జనరేటర్, కంటైనర్ ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ కు కృత్ఞతలు తెలిపారు. వచ్చే రెండేళ్లలో ప్రతి మండలానికి బిటి రోడ్లు వేయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

మస్తిపూర్ గ్రామంలో సీసీ రోడ్లు వేయించినట్లు తెలిపారు.

ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ. 10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ రాష్ట్ర చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరితో పాటు రాష్ట్ర చైర్మన్ శివసేనారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఆత్మకూర్ మార్కెట్ కమిటి చైర్మన్ రాహమతుల్ల, గీత కార్మికుల సంఘం రాష్ట్ర చైర్మన్ నాగరాజు, గౌడుఅడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, తహసిల్దార్ చాంద్ పాషా, ఎంపీడీఓ శ్రీపాద్, మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ఆత్మకూర్ పి ఎస్ సి అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ఆత్మకూర్ మాజీ సర్పంచ్ మొగిలి గంగాధర్ గౌడ్ వనపర్తి జిల్లా నాయకులు అయుబ్ ఖాన్ అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ఆత్మకూర్ మండల అధ్యక్షులు పరమేష్ తులసిరాజు నల్గొండ శ్రీనివాసులు కార్యకర్తలు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాభావం .. భవిష్యత్తుకు ఉపయోగకరం



**పాపన్నపేట, నవంబర్ 22 (జనంసాక్షి) :**
జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశం శనివారం మల్లంపేటలో నిర్వహించగా మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ పాల్గొని వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. శిబిరానికి ముందు,శిబిరం తర్వాత మీలోని ప్రవర్తన మారిందని విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళినా సేవా లక్షణం కలిగినప్పుడే జీవితంలో తృప్తి పొందగలమని ఈ క్యాంపు వాలంటీర్ల యొక్క పరివర్తనను క్రమశిక్షణను,అంకిత భావాన్ని పెంపొందింపజేస్తాయన్నారు.

ప్రారంభం కంటే గొప్ప ముగింపు ముఖ్యం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి మల్లంపేటలో ఆదివారం ప్రారంభించిన ఈ క్యాంపు శనివారం ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్యాంపు ప్రారంభం నుండే వాలంటీర్లు గ్రామ సర్వే,శ్రమదానం,సాంస్కృతిక కార్యక్రమాలు,ఆరోగ్య శిబిరం,అనేక అవగాహన కార్యకలాపాల ద్వారా ఈ క్యాంపును అద్భుతంగా ముగించారన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలు మీ భవిష్యత్తులో ఉపయోగపడతాయన్నారు.

**మా గ్రామంలో మార్పుకు నాంది**
**- కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి**

ఈ వారం రోజుల పాటు చేసిన కార్యక్రమాల ద్వారా మా ప్రజలను పరిశుభ్రత వైపు,విజ్ఞానం వైపు,ఆరోగ్యం వైపు ఆలోచింపజేసాయన్నారు. మూఢనమ్మకాలను విడనాడారు. మీ ఈ సేవకు గానూ మా గ్రామాన్ని ఎంచుకున్నందుకు ఎన్.ఎస్.ఎస్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు అందరికీ ఏఎస్పీ,డిఐఈఓ లు సర్టిఫికెట్ లు అందజేశారని ప్రోగ్రాం ఆఫీసర్ జూలకంటి శ్రీనివాస్ వెల్లడించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు,అధ్యాపకులు ఉన్నారు.



## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ పోటీలకు గురుకుల విద్యార్థి

**నవంబర్ 22 కోహెడ (జనంసాక్షి):** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి మేకల విష్ణువర్ధన్ ఇన్స్పైర్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల గైడ్ టీచర్ తిరుపతిరెడ్డి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీలలో సిద్దిపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో "బొగ్గు పులుసు వాయువు" సంగ్రహించే పరికరం అనే ప్రాజెక్టును రూపొందించి రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల, కళాశాల, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు. అలాగే తోటి విద్యార్థులు అభినందించారు.

## వార్డులు రిజర్వేషన్ ఖరారు, ఎంపీడిఓ విజలక్ష్మి



**కృష్ణ నవంబర్ 22 (జనం సాక్షి ):** మండలం కేంద్రముతో పాటు అన్ని గ్రామాల వార్డులు మహిళ రిజర్వేషన్ ఖరారు చేసినట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి శనివారం ప్రకటించారు.కృష్ణ 8 వార్డులుగాను బిసి 4, జనరల్ 4. ఐన పూరు గ్రామంలో 8 వార్డులుకు గాను ఎస్సి మహిళా 4 , బిసి మహిళ 2, మహిళ జనరల్ 4. అలంపల్లి 8 వార్డులు గాను 2 ఎస్సి, బిసి 3 , 3 జనరల్ . చేగుంట 10, వార్డులు గాను 6 ఎస్సి, 2 బిసి , 5 జనరల్ . గుడెబల్లూరు 14 వార్డులు గాను 2ఎస్సి , బిసి 5, జనరల్ 7, గురుజల్ 8 వార్డులుగాను బిసి 4, జనరల్ 4.హిందూపూర్ 12 వార్డులుగాను 2 ఎస్సి బిసి 5, జనరల్ 5. కున్సీ 10 వార్డులుగాను 2ఎస్సి, 4బీసీలు, జనరల్ 4.కుసుమూర్తి 8వార్డులుగాను , 4 బీసీ , జనరల్ 4.ముడుమల్ 10 వార్డులుగాను 5 బిసి , జనరల్ 5.మురహరి దొడ్డి 8వార్డులుగాను 1ఎస్సి, 3 బిసి, జనరల్ 4. తంగడిగి 8వార్డులుగాను ఎస్సి 1, బిసి 3,జనరల్ 4. ఖాన్ దొడ్డి 8వార్డులుగాను బిసి 4 జనరల్ 4 రిజర్వేషన్ లు ఖరారు అయినట్లు వారు ఎలెక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు అని అన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ మూరక్ చెక్కుల పంపిణీ

**గద్వాల టౌన్ నవంబర్ 22 జనంసాక్షి**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గంకు సంబంధించిన వివిధ గ్రామాలకు, పట్టణానికి చెందిన మహిళలకు కళ్యాణి లక్ష్మి,షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా 750 మంది లబ్ధిదారులకు 1లక్ష 116 రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి పథకం పెళ్లిళ్లకు కానుకగా 1లక్ష 116 రూపాయలను అందిస్తున్నారని అన్నారు.పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలని అధికార పార్టీకి మద్దతు తెలుపాను అని అన్నారు.అధికార పార్టీలో భాగస్వామ్యం సంక్షేమ పథకాలు నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం ఉంటుందని అభివృద్ధి పార్టీకి మద్దతు తెలిపి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,జోగులాంబ గద్వాల జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షులు పచ్చర్ల శ్రీధర్ గౌడ్,గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు,మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ మాజీ కౌన్సిలర్స్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఆలయం కమిటీ డైరెక్టర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

కేంద్రంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి కార్మిక గనులల శాఖ,మెదక్ ఇన్చార్జి మాత్యులు వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు వారి చేతిలో మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో 1,27,000 కుటుంబాలకు ఉచిత కరెంటు ఇచ్చామని లక్ష 26 వేల కుటుంబాలకు 500 గ్యాస్ కనెక్షన్ అందించామని, 900 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని దానికి 57 వేల కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 100 కోట్ల రూపాయల సబ్సిడీని మహిళల ప్రయాణం ద్వారా ఆర్టీసీకి అందించామన్నారు. 21 కోట్ల మహిళలకు వడ్డీలేని రుణాల అందించామని,రాష్ట్రంలో సమర్థవంతంగా 6 గ్యారంటీ అమలైతున్నాయని తెలిపారు.

ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, ఇప్పుడు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా నర్సాపూర్ నియోజకవర్గంలో త్వరలోనే మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు చీరలను అందజేయడం జరుగుతుందన్నారు.

నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చెక్కుల కోసం చాలామంది మహిళలు ఎదురు చూస్తున్నారని, ప్రతినెల మంత్రి నియోజకవర్గానికి వచ్చి ఇస్తే ఇంకా సంతోషంగా ఉంటుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం వర్షానికి నానిపోయి నల్లగా మారిందని నల్లగా మారిన ధాన్యాన్ని కొని డబ్బులు రైతుల ఖాతాలో వెయ్యాలన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలని, కొంతమంది రైస్ మిల్లర్లు దొడ్డి ధాన్యం కొంటలేరని, పంట నష్టం జరిగిన చోట ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గానికి సాగు జలాల కోసం సింగూరు నీరు అందించాలని, గ్రామాల్లో తండాల్లో ఇటీవల కృష్ణ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి విన్నవించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణం అన్నారు. ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు తెలిపారు.ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే , కలెక్టర్ తో కలసి పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను, కళ్యాణ లక్ష్మి చెక్కులను, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఫ్యాక్స్ చేర్మెన్లు, ఆర్డీవో మైపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, తహసిల్దారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం రాయరావు చెరువులో మంత్రి వివే క్ చేప పిల్లలను వదిలారు.

# విజయవంతమైన సూపర్ నోవా శిబిరం



**జడ్చర్ల, నవంబర్ 22 (జనంసాక్షి):** వాయిస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఫైర్ ఫ్లైస్, సూపర్ నోవా కార్యక్రమం విజయవంతమైంది. పోచమ్మ గడ్డ తండా సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ బాలానగర్ ప్రాంగణంలో నిర్వహించిన ఫైర్ ఫ్లైస్, సూపర్ నోవా కార్యక్రమంలో పోచమ్మ గడ్డ తండా, మల్లె బోయిన్ పల్లి విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భద్రత, భవిష్యత్తు ప్రణాళిక, లింగ అవగాహన, ఆత్మవిశ్వాస అభివృద్ధి వంటి ముఖ్యాంశాలపై నిపుణులు విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. మునుపటి శిబిరాలలో నేర్పిన నైపుణ్యాలను మరింత బలోపాతం చేయడానికి వివిధ కార్యచరణలు చేపట్టగా విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఆర్ రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వాయిస్ సంస్థ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమా లు విద్యార్థుల్లో చైతన్యం పెంచి భవిష్యత్తులో సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఎంతో ఉపయోగపడతాయని అభినందించారు.

## 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చదవాలి

**- డిఇఓ విజయలక్ష్మి**

**మల్దకల్ నవంబర్ 22 (జనంసాక్షి) :** పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి ప్రణాళికతో 100% ఉత్తీర్ణత లక్ష్యంగా



చదువుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి సూచించారు. పాఠశాలల మానిటరింగ్ లో భాగంగా శనివారం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల సముదాయ సమావేశాన్ని సందర్శించి పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చేపడుతున్న చర్యలకు సంబంధించి రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు.విద్యార్థులు రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొనందుకు ఆమె అభినందించిమెడల్స్ బహూకరించారు. పాఠశాల సముదాయ సమావేశంలోని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో యుడైస్, ఫైవ్ పాయింట్ జీరో అవగాహన కార్యక్రమం,లైబ్రరీ పీరియడ్ నిర్వహణ, మధ్యాహ్న భోజన నిర్వహణ తోపాటు పలు కార్యక్రమాలను సజావుగా నిర్వహించడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చడంలో రాజీ పడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్ జిల్లా సమన్వయ అధికారి అంపయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలి : తపస్

**జడ్చర్ల, నవంబర్ 22 (జనంసాక్షి):**
ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు తప్పనిసరి చేసిన టెట్ నుంచి మినహాయించాలని తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు కోరారు. ఈ మేరకు తపస్ రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణను మర్యాదపూర్వకంగా కలిసి మెమోరాండం అందజేశారు. ఎన్సిటిఇ నిబంధన ప్రకారం 2010 కన్నా ముందు నియమితులైన ఉపాధ్యాయులకు నిబంధనల ప్రకారం మినహాయింపు వచ్చే అవకాశం ఉంటుంది, కాబట్టి వారికి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ కేంద్ర విద్యా శాఖ మంత్రితో మాట్లాడుతానని, వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో తప్పకుండా ప్రస్తావించి మినహాయించే విధంగా చూస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవ సురేష్, తపస్ జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్, రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్ గౌడ్, వెంకట చలపతి, శ్రీధర్ రెడ్డి, కాశి రావు, మన్యం పాల్గొన్నారు.

# మహిళలకు అభివృద్ధి, సంక్షేమంలో సముచిత స్థానం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 22 (జనం సాక్షి):** స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ లాంఛనంగా ప్రారంభించిన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో శిల్పారామంలో మహబూబ్ నగర్ నియోజ కవర్గంలోని మహిళలకు చీరలు పంపిణీ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లో మహిళలకు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి రెడ్డి అన్నారు. శ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని ప్రభుత్వం మహిళలకు కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఆర్.టి సి. బస్సులలో ఉచిత ప్రయాణం,200 యూనిట్ ల వరకు ఉచిత కరెంట్,ఆర్.టి.సి కి.బస్సులు కొనుగోలు చేసి అద్దెకు ఇవ్వడం,మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలుతదితర ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు అమలు



చేస్తుందని అన్నారు. మహిళలు గౌరవం పెంచేలా సిరిసిల్ల నేత కార్మికులు నేసిన నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ ఆసుపత్రిలో డెలివరీ అయిన నియోజకవర్గ మహిళలకు హెల్త్ కిట్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ వరి కొనుగోలు, పెట్రోల్ బంకులు, ప్రతి నియోజకవర్గానికి ఒక సోలా ర్ ప్యానెల్ వంటి పలు కార్యక్రమాల ద్వారా మహిళా సమాఖ్యల ఆధ్వ ర్యంలో అభివృద్ధి చర్యలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. నాణ్యత చీరలను ప్రతి అర్హులైన మహిళలకు యస్ ఏఛ్ జియస్ ద్వారా పంపిణీ చేసి మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి కేంద్రంగా నిలబెడతామని అన్నారు. రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యతనిచ్చే



పాలనను అమలు చేస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహా రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి, డిఆర్‌డిఓ, మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి నర్సింహులు మహబూబ్‌నగర్ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కె. స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరలు పంపిణీ

## 119 కల్యాణలక్ష్మి, షాదిముబారకు చెక్కుల అందజేత



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 22 :** జనగామ నియోజకవర్గంలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దుల్మిట్ట మండలాల మహిళలకు చేర్యాల పట్టణంలోని రేణుక గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఇంద్రా మహిళా శక్తి పథకం భాగంగా స్వయం సహాయక గ్రూపుల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా భువగిరి ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీ చామల మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనులను చేస్తూ ప్రజలచేత మెప్పు పొందుతూ ముందుకు వెళ్తుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుచ తప్పకుండా నెరవేస్తున్నమని తెలిపారు. ఎంఎల్‌ఏ పల్లా మాట్లాడుతూ గతంలో తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బతుకమ్మ పండుగకు బతుకమ్మ చీరలు సమయానికి ఇచ్చామని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చీరలను కేవలం డ్వాక్రా సంఘాల మహిళలకు మాత్రమే కాకుండా రాష్ట్రంలోని ప్రతి మహిళకు సమానంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనగామ శాసనసభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామలం కిరణ్ కుమార్ రెడ్డి చేతులమీదుగా మొత్తం 119 కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



# చేర్యాలలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 22 :** చేర్యాల ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నా చేర్యాల పట్టణంలో 8 కోట్ల 70లక్షలతో నిర్మించిన 30 పడకల నూతన సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని శనివారం రోజు భువనగిరి ఎంపీ చమాల కిరణ్ కుమార్ రెడ్డి,జనగామ ఎంఎల్‌ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి, సిద్దిపేట కలెక్టర్ కలిసి ప్రారంభించారు.చేర్యాల మండల ప్రభుత్వ హాస్పత్రి నూతన భవనాన్ని ప్రారంభంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చమల, ఎంఎల్‌ఏ పల్లా మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని, గతంలో ఏ అనారోగ్య సమస్య వచ్చినా వరంగల్ ఎంజీఎం, హైదరాబాద్ పెద్ద ఆసుపత్రులపై ఆధారపడాల్సి వచ్చేదని, కొత్త హాస్పత్రి భవనం ప్రారంభంతో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు. నూతన భవనం ఎంతో అందంగా, సక్రమంగా నిర్మించబడిందని అభినందిస్తూ, ఇప్పుడున్న మిగతా అవసరాలను తీర్చేలా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఇంకా బలోపేతం చేస్తామని, ప్రత్యేకంగా మ్యాన్‌పవర్, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, నర్సులు కొద్దిగా తక్కువగా ఉన్న విషయాన్ని గుర్తించి, వీటిని తక్షణమే భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ కి తెలిపారు. కనీసం రోజుకు ఐదు మందికి అయినా డయాలిసిస్ సేవలు అందించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తే స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. చేర్యాల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే దిశగా ఈ నూతన భవనం మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, డిసిఎచ్‌ఓ అన్నపూర్ణ, ప్రభుత్వ అధికారులు, డాక్టర్ల బృందం, స్థానిక కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరుకు రైతులను ఆదుకోవాలి

**చెరుకుకు టన్ను కు రూ.500 బోనస్ ప్రకటించాలి**

**మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవించిన**

**ఎంపి సురేష్ శెట్కార్, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సిడిసి చైర్మెన్లు**

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 22 (జనం సాక్షి)**

చెరుకు రైతులను ఆదుకోవాలని చెరుకు టన్నుకు 500 రూపాయలు బోనస్ ప్రకటించాలని శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ఎంపి సురేష్ శెట్కార్, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డితో కలిసి సిడిసి చైర్మెన్లు విన్నవించారు. ఈ సందర్భంగా చెరుకు రైతులకు రవాణా టోల్గేట్లను మినహాయింపు ఇవ్వాలని చెరుకు రైతుల టన్నుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని యాంత్రీకరణ పథకాన్ని సిడిసి ల ద్వారా నిధులిచ్చి అమలు చేయాలి. చెరుకు రైతులకు సిడిసి ద్వారానే ఎరువులు అందించాలి ఫ్యాక్టరీల కు చెరుకును సాఫీగా రవాణా చేసేలా అంతర్గత రోడ్‌ల నిర్మాణానికి నిధులు సమకూర్చాలి.చెరుకు రైతుల కు డ్రిప్ ఇరిగేషన్‌కు నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి సిడిసి చైర్మెన్ గడీల రామ్ రెడ్డి పాటు గాయత్రి, గణపతి, మధుకాన్, కాకతీయ, కృష్ణవేణి, గంగా కావేరి ఫ్యాక్టరీల పరిధి లోని సిడిసి చైర్మెన్ లు పాల్గొన్నారు.



# అగ్ని జ్వాలలో పడి

**పాపన్నపేట, నవంబర్ 22 (జనంసాక్షి) :**



అగ్ని జ్వాలలో చిక్కుకొని ఓ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మెదక్ జిల్లా పొడిచన్ పల్లి గ్రామంలో శనివారం వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. గ్రామానికి చెందిన బగుడం నర్సింలు (47) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం భార్యతో కలిసి గ్రామంలో ఉన్న పొలం వద్దకు వెళ్లి పొలంలో వరి కొయ్యలను కాల్చి వేయడానికి మంట పెట్టారు. ఆ మంట వీరి పొలంతో పాటు పక్క పొలంలోకి వెళ్లడంతో మంటను ఆర్పేందుకు వెళ్లాడు. ఇతనికి కాలు సరిగా లేక నడవలేని పరిస్థితి ఉండడంతో మంటలు ఆర్పుతూ అదే మంటల్లో చిక్కుకున్నాడు. దీంతో తల, శరీరానికి మంటలు అంటుకొని తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందా డు. కాసేపటికి భార్య సులోచన గమనించి స్థానికులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# దేశ ప్రజలందరికీ రాజ్యాంగమే రక్ష




**భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం పౌరులందరి బాధ్యత**

**విద్యార్థి, యువకులు రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలి**

**ప్రముఖ న్యూరో సర్జన్ వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి**

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 22 (జనం సాక్షి)**

దేశ ప్రజలందరికీ రాజ్యాంగమే రక్ష ,భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం పౌరులందరి బాధ్యత విద్యార్థి, యువకులు రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలి. ప్రముఖ న్యూరో సర్జన్ వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డి లోని అంబేద్కర్ భవన్‌లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ పరిరక్షణ మన కర్తవ్యం అంశంపై సెమినార్ ఈ సెమినార్ కు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యూరో సర్జన్ వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని భావ ప్రకటన స్వేచ్ఛ లౌకిక తత్వం స్వేచ్ఛ సమానత్వం అందరికీ విద్య వైద్యం వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించిందని ప్రపంచంలోనే గొప్పది భారత రాజ్యాంగం అని కొనియాడారు దేశ పౌరులందరికీ రక్షణగా ఉన్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం పౌరులుగా మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం శివకుమార్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ , డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్ ,నర్సింలు, రాజు, జిల్లా సహాయ కార్యదర్శి గణపతి, దాసు, జిల్లా కమిటీ సభ్యులు జయకుమార్, చరణ్ ,మహేష్, గంగారాం బాబురావు, నాయకులు శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి**

**మక్తల్, నవంబర్ 22 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాలను శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను, స్టాక్ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గదిలోకి వెళ్లి వంటకు వినియోగించే నిత్యవసర సరకులైన బియ్యం, పప్పు, ఉప్పు, పసుపు, మిరప పొడి, పాలు, నూనె, గుడ్లను పరిశీలించి నాణ్యతను చూశారు. పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం, భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాణి ఎలిజబెత్, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.